AP 4PG 16 - 3- 2026 monday qxp_Layout 1 16-03-2026 06:57 AM Page 1

విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
సోమవారం 16 మార్చి 2026

# ఉద్యోగ కల్పనే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం

- ఉద్యోగ మేళాలతో వేలాది మంది నిరుద్యోగులకు గొప్ప వరం
- 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషి
- హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవతో భారీ జాబ్ మేళా ఏర్పాటు అభినందనీయం
- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.



పుట్టపర్తి, మార్చి 15 (అనంత ప్రభ)
చదువుకున్న ప్రతి ఒక్కరికీ ఉద్యోగం ఇవ్వాలన్నది దే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పమని రాష్ట్ర ఐటీ,సమాచార పౌర సంబంధాలు, ఎన్ ఆర్ ఐ,తెలుగు సాంస్కృతిక ,మైనార్టీ శాఖల మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. హిందూపురం సప్తగిరి డిగ్రీ కళాశాలలో ఆదివారం హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణ సౌజన్యంతో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మరియు సి ఈ ఐ ఎల్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ జాబ్ మేళాకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు హిందూపురం ఎంపీ పార్థసారథి ,జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్,మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ,ఇతర కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు డైరెక్టర్లులతో కలసి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో ఉద్యోగాల కలపని ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,రాష్ట్ర ఐటీ , విద్యాశాఖ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రత్యేక చొరవతో రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒక జాబ్ మేళా ను ఏర్పాటు చేసి ఆ ప్రాంతాల్లోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ధ్యేయంగా మంత్రి నారా లోకేష్ లక్ష్యంగా పెట్టుకున్నారని వెల్లడించారు. హిందూపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవతో ప్రముఖ కంపెనీల్లో సుమారు 5000 మందికి ఉద్యోగాలు కల్పించే విధంగా ఈరోజు భారీ జాబ్ మేళాను ఇక్కడ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే బాలకృష్ణను కొనియాడుతూ మాజీ మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యంగా వెనుకబడిన ఉమ్మడి అనంతపురం జిల్లాలోని సత్యసాయి జిల్లాలో ఎన్నో అంతర్జాతీయ పేరుగాంచిన కియా వంటి కార్ల పరిశ్రమతో పాటు అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు కావడం వల్ల వేలాది మందికి ఉద్యోగాలు రావడానికి ఏ మాత్రం కొదవ లేదన్నారు. అయితే నిరుద్యోగ యువతీ యువకులు ఆయా రంగాల్లో వృత్తి విద్యల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు అంతేకాకుండా ఉద్యోగం పొందిన అభ్యర్థులు ఆయా కంపెనీల సూచన మేరకు విధుల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మంచి పేరును సంపాదించుకోవాలని కోరారు. ఉద్యోగం పొందిన యువతీ యువకులు ఆయా రంగాల్లో కష్టపడి పనిచేసి కంపెనీ అభివృద్ధికి తోడ్పాటునిస్తే ఆ వ్యక్తికి తగిన గుర్తింపు తప్పకుండా లభిస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలంటే ఉద్యోగం పొందిన కంపెనీల్లో కష్టపడి రాణించాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 మాసాల్లోనే ఇప్పటికే లక్షలాదిమందికి ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను ప్రత్యేకంగా గుర్తుపెట్టుకోవాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి యువతీ యువకులను కోరారు. జాబ్ మేళాకు తరలివచ్చిన వివిధ కంపెనీలను ఇక్కడికి వచ్చిన నిరుద్యోగులను మాజీ మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు నిరుద్యోగులు ప్రముఖ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ఆత్మరక్షణకు ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలి



గుంతకల్లు, మార్చి 15 (అనంత ప్రభ)
గుంతకల్ పట్టణంలోని బళ్లారి రోడ్డులో ఉన్న వివేకానంద పార్క్‌లో ఆదివారం 7వ ఇంటర్ డిస్ట్రిక్ట్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఏఎస్ గోజు రియు కరాటే అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో రాయలసీమ ప్రాంతానికి చెందిన సుమారు వెయ్యి మంది విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.

పోటీల్లో విజేతలకు జ్ఞాపికలు మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు. ముఖ్య అతిథులుగా అత్యవసర చికిత్స వైద్య నిపుణుడు డాక్టర్ సుధీర్, చిన్నపిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ శ్రీనివాస్ గుప్తా, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్ యాదవ్, గుంతకల్ వన్ టౌన్ ఎస్సై కళ్యాణ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నప్పుడు ముఖ్యంగా అమ్మాయిలు తమను తాము రక్షించుకోవడానికి కరాటే ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కరాటే నేర్చుకోవడం ద్వారా క్రమశిక్షణ, ఆత్మస్థైర్యం, శారీరక-మానసిక దృఢత్వం పెరుగుతాయని తెలిపారు. నేటి సమాజంలో ప్రతి అమ్మాయికి కరాటే శిక్షణ ఎంతో అవసరమని వివరించారు.

అనంతరం కరాటే పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు చిట్టిబాబు, కరాటే అకాడమీ ఆల్ ఇండియా చీఫ్ టెక్నికల్ డైరెక్టర్ ఎం.అల్తాఫ్ పాషా, ఇన్స్ట్రక్టర్ ఎస్.ఫైరోజ్, గుంతకల్ అకాడమీ ఇంచార్జ్ దినేష్, గుంతకల్ రైల్వే స్పోర్ట్స్ అకాడమీ ఆర్గనైజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి హైస్కూల్ విద్యార్థుల ప్రతిభకు ప్రముఖుల ప్రశంసలు





యాడికి, మార్చి15 (ఆనంత ప్రభ)
యాడికి మండల కేంద్రములోని వాగ్దేవి హైస్కూల్ విద్యార్థులు హైదరాబాద్‌లో నిర్వహించిన నేషనల్ అబాకస్ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి పలు విభాగాలలో ప్రథమ బహుమతులు సాధించారు. ఈ విజయంతో వారు అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచడం పట్ల స్థానిక ప్రజలు, విద్యావేత్తలు, ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల ఈ విజయంపై తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి అభినందనలు తెలిపారు. చిన్న వయస్సులోనే జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు తమ కృషి, పట్టుదలతో రాష్ట్రం, దేశ స్థాయిలో గుర్తింపు పొందడం ఆనందకర విషయమని తెలిపారు. అలాగే మాజీ మంత్రి జె.సి. దివాకర్ రెడ్డి కూడా విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఫోటోలు దిగుతూ వారి ప్రతిభను కొనియాడారు. కష్టపడి చదువుకుంటే విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగగలరని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ పోటీలలో వాగ్దేవి హైస్కూల్‌కు చెందిన పలువురు విద్యార్థులు వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతులు సాధించడం విశేషంగా నిలిచింది. విద్యార్థుల ఈ విజయం పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయుల కృషి మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహ ఫలితమని నిర్వాహకులు తెలిపారు. అబాకస్ వంటి మానసిక వికాసాన్ని పెంపొందించే పోటీలలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల ఆలోచనా శక్తి, లెక్కింపు సామర్థ్యం మరింత పెరుగుతుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులు రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ, రాబోయే పోటీలలో కూడా పాల్గొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు

## ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా రంజాన్ తోఫా పంపిణీ



అనంతపురం, మార్చి 15 (అనంత ప్రభ)
అనంతపురం అర్బన్ నియోజకవర్గం నుంచి హజ్ యాత్రకు వెళ్లే వారికి తనవంతుగా సహాయమందిస్తానని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. రాంనగర్ క్యాన్ పెట్రోల్ బంక్ వద్ద టీడీపీ నాయకుడు నియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దగ్గుపాటి హాజరయ్యారు. ఎమ్మెల్యే దగ్గుపాటికి స్థానిక మైనార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా రంజాన్ తోఫాను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఒక సామాన్య కార్యకర్త నియాజ్ 2వేల మంది ముస్లింలకు రంజాన్ తోఫా అందించడం అభినందనీయమన్నారు. అయితే ఒక సామాన్య కార్యకర్త ఇంత చేస్తే గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ఒక్కరికి కూడా రంజాన్ తోఫా ఇవ్వలేదన్నారు. ముస్లిం మైనార్టీల కోసం చంద్రబాబు అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను రద్దు చేశారన్నారు. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాక ముస్లిం మైనార్టీల పథకాలను పునరుద్ధరించారన్నారు. ఇమామ్ మౌజీన్లకు పెండింగ్ లో ఉన్న వేతనాలను 90 కోట్ల మేర చెల్లించారన్నారు. అలాగే ముస్లిం మహిళలు వివాహాలకు ఆర్థిక సాయం, హజ్ యాత్రికులకు 60 వేల రూపాయల ఆర్థిక సాయం ఇస్తున్నారన్నారు. బడ్జెట్ లో కూడా 6090 కోట్ల రూపాయలు మైనార్టీలకు కేటాయించారన్నారు. అనంతపురం నుంచి హజ్ యాత్రకు వెళ్లే వారికి విమానాల వరకు అయ్యే ఖర్చు తానే భరిస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాలర్ భాష, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, నగర ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టిడిపి మైనార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారుద్దలు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ తరఫున ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ





ఆత్మకూరు, మార్చి 15 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల కేంద్రంలోని ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే పరిటాల సనీతమ్మ రంజాన్ ఇఫ్తార్ విందు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని కనకదాస కళ్యాణమండపంలో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక మైనార్టీ నాయకులకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా సుమారు 200 కుటుంబాలకు, 8రకాల వస్తువులతో రంజాన్ తోఫా అందజేశారు. అనంతరం స్థానికంగా ఉన్న రెండు మసీదుల్లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఎమ్మెల్యే సునీతకు స్థానిక మైనార్టీ నాయకులు, మతపెద్దలు ఘన స్వాగతం పలికారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వారికి పండ్లు అందజేసి దీక్షలు విరమింపజేశారు. ఆ తర్వాత ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వయంగా వారికి భోజనం వడ్డించారు. ఉదయం రాప్తాడు మండలం చిన్మయనగర్ కు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త బాష అతని మిత్రుల ఆధ్వర్యంలో అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో రంజాన్ తోఫా పంపిణీ చేశారు. 2వందల ముస్లిం కుటుంబాలకు 6రకాల వస్తువులతో కూడిన రంజాన్ తోఫా కిట్ ను సునీత అందజేశారు. రంజాన్ మాసంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టిన మైనార్టీ నాయకులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగ రంజాన్ అని అన్నారు. తాను పౌరసరఫరాలశాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే రంజాన్ తోఫాను ప్రారంభించామన్నారు. ముస్లింల కళ్లలో ఆనందం చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చాక మళ్లీ మైనార్టీల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. మరోసారి రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని పునఃప్రారంభించేలా ప్రణాళికలు చేస్తున్నట్టు ఆమె తెలిపారు. ఆత్మకూరు మండలం కేంద్రంలోని మసీదుల్లో సమస్యల పరిష్కారం కూడా చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో తాగినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించబోతున్నామని ప్రతి ఇంటికి కొళాయి వస్తుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

## ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి & ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి



శింగనమల, మార్చి 15 (అనంత ప్రభ)
ముస్లింలకు ఎంతో పవిత్రమైన పండుగ రంజాన్ మాసమని వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి తెలిపారు. ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దానధర్మాలతో రంజాన్ మాసం ముస్లింలకు ఆధ్యాత్మికంగా ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఎస్ఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో సింగనమల మాజీ శాసనసభ్యురాలు జొన్నలగడ్డ పద్మావతి, వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో ఆయన ముస్లిం సోదరులతో కలిసి నమాజ్‌లో పాల్గొన్నారు. అనంతరం అందరికీ ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అల్లా చల్లని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

అలాగే మత సామరస్యాన్ని కాపాడుతూ అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్, పొలిటికల్ అడ్వైజర్ కమిటీ నెంబర్ (పీఏసీ సభ్యులు) ఎస్ యండి ఇస్మాయిల్ , వైస్సార్సీపీ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు సైఫుల్లా, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## బొంబాయి రమేష్ నాయుడును పరామర్శించిన బాల రమేష్ బాబు



యాడికి, మార్చి 15 (అనంత ప్రభ )

వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు బొంబాయి రమేష్ నాయుడు కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న యాడికి మండల వైసీపీ సీనియర్ నాయకుడు బాల రమేష్ బాబు ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. బొంబాయి రమేష్ నాయుడు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వేళ్లబోయిన వెంకటేష్, కలమడి రామ్మూర్తి, కోడూరు సుబ్బారెడ్డి, పిన్నేపల్లి శేఖర్ రెడ్డి, చితంబర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, రామయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు



యాడికి, మార్చి 15 (అనంత ప్రభ)

యాడికి మండలం కమలపాడు గ్రామ పంచాయతీలోని శ్రీ లక్ష్మీ కొత్త వెంకటరమణ స్వామి ఆలయంలో ఆదివారం నూతన ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యాడికి మండల మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టిడిపి సీనియర్ నాయకులు గొర్తి రుద్రమ నాయుడు, నరసింహ చౌదరి, కోడూరు నీలకంఠారెడ్డి, తాండ్ర విక్రమ్ తదితర టిడిపి నాయకులు హాజరై నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు

## రైతన్న మీకోసం,ఆరు రోజుల అవగాహన కార్యక్రమాలు



యాడికి, మార్చి 15 (అనంత ప్రభ)

రానున్న ఖరీఫ్ సీజన్‌లో ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులకు అవగాహన కల్పించేందుకు నేటి నుండి ఆరు రోజుల పాటు గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు యాడికి మండల వ్యవసాయ శాఖ అధికారి మహబూబ్ బాషా తెలిపారు. వాతావరణ నిపుణుల అంచనాల ప్రకారం 2026లో నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా వచ్చే అవకాశం ఉండడంతో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదై పంటలపై ప్రభావం పడే అవకాశముందని తెలిపారు. అధిక ఉష్ణోగ్రతలు, నేలలో తేమ తగ్గడం, పురుగులు మరియు తెగుళ్ల సమస్యలు పెరిగే అవకాశముందని హెచ్చరించారు. ఈ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులు ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్, 365 రోజులు పంటలతో భూమిని కప్పే విధానం, మల్టీ క్రాపింగ్ మోడల్స్, ఎనీ టైం మనీ మోడల్, డ్రాట్ ప్రూఫింగ్ మోడల్ వంటి పద్ధతులను అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజా ప్రతినిధులు విరివిగా పాల్గొని అవగాహన పొందాలని అధికారులు కోరారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా రంజాన్ తోఫా పంపిణ



అనంతపురం, మార్చి 15 (అనంత ప్రభ)

రంజాన్ మాసంను పురస్కరించుకుని అనంతపురం నగరంలోని 43వ డివిజన్ నందు కీర్తిశేషులు అడ్వకేట్ ఇసాక్ సోదరులు ఇర్ఫాన్, ఇమ్రాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంకు వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. త్యాగానికి ప్రతీక రంజాన్ అని, రంజాన్ ను పురస్కరించుకుని పేదలకు తోఫా ను ఇస్తున్న ఇర్ఫాన్, ఇమ్రాన్ సోదరులను అభినందించారు. ప్రతి ఒక్కరు సోదర భావంతో పండుగ జరుపుకునే విధంగా తోఫా పంపిణీ చేయడం హర్షణీయమని కొనియాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఇసాక్, చాందిని మస్జిద్ చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ హాజీ మునీర్ సాబ్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఫయాజ్, సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి, మైనార్టీ జిల్లా అధ్యక్షులు సైఫుల్లా, కార్పొరేటర్లు రహమతుల్లా, టీవీ చంద్రమోహన్ రెడ్డి, శ్రీనివాసులు, అనిల్ కుమార్ రెడ్డి, మైనార్టీ నాయకులు షేక్షావలి,ఆసిఫ్ మరియు 43వ డివిజన్ నాయకులు కిషోర్ బాబు, ధనుబాబు, వడ్డే గణేష్, జహీర్, జాఫర్, దాదు, వడ్డే యశ్వంత్, కాసిం, మంజు,పార్థు తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా స్వామి వారి కళ్యాణం, నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట





యాడికి, మార్చి 15 (అనంత ప్రభ)

యాడికి మండలం కమలపాడు పంచాయతీ పరిధిలోని కొత్త రాయుడు స్వామి కొండపై స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీ కొత్త వెంకటరమణ స్వామి ఆలయంలో ధ్వజస్తంభ పునర్నిర్మాణ కార్యక్రమం భక్తుల గోవింద నామస్మరణల మధ్య ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హోమాలు,గణపతి, హనుమ,గరుడ, శంకు,చక్ర నామాల ప్రతిష్ఠ, బలిపీఠం ఏర్పాటు, స్వామివారి పాదాలు, జయవిజయ విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. అనంతరం నూతనంగా నిర్మించిన కళ్యాణ వేదికలో శ్రీ లక్ష్మీ భూదేవి సమేత వెంకటరమణ స్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. దాదాపు 2000 మంది భక్తులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు గంగవరం ఫ్యామిలీ వారు తెలిపారు. భక్తుల రాకపోకల సౌకర్యార్థం వాగ్దేవి స్కూల్ బస్సు, విజన్ స్కూల్ బస్సుతో పాటు నాలుగు ప్రైవేట్ వాహనాలను ఉచితంగా ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. దేవుని కృపతో అన్ని కార్యక్రమాలు సజావుగా అనుకున్న సమయానికే పూర్తయ్యాయని కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగవరం చంద్రయ్య ఫ్యామిలీ సభ్యులు, సత్యనారాయణ, సూరి, శేఖర్, సురేష్, ప్రసాద్, రవి, ప్రదీప్, కేదార్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## యాడికి మండలంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర పరీక్షలు



యాడికి, మార్చి 15 (అనంత ప్రభ)

యాడికి మండలంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమములో భాగంగా ఆదివారం నిర్వహించిన అక్షరాస్యత పరీక్షలు విజయవంతంగా ముగిశాయి. మండలంలోని మొత్తం 41 కేంద్రాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు మండల వ్యాప్తంగా 2025 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు, 810 మంది ఉపాధి హామీ వేతనదారులు హాజరై తమ అక్షరాస్యతను పరీక్షించుకున్నారు. వెలుగు ఏపీఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పరీక్షల నిర్వహణ సక్రమంగా జరిగినట్లు అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు వయోజన విద్య ఉప సంచాలకులు వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు వెలుగు ఏపీఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.అక్షరాస్యత పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని తెలిపారు. పరీక్షల నిర్వహణలో సచివాలయ సిబ్బంది, డబ్ల్యూఈఏలు, అంగన్వాడీ టీచర్లు, వాలంటీర్ టీచర్లు, సీసీలు, వివోఏలు తదితరులు పాల్గొని సహకరించారు. మండలంలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు.అక్షరాస్యత పెంపుదలకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు

## కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ -- మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ భాస్కర్ రెడ్డి భేటీ



ఆదోని, మార్చి 15 (అనంత ప్రభ)

కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ఆదోని పట్టణంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ భాస్కర్ రెడ్డి స్వగృహానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రాంతంలోని ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై విస్తృతంగా చర్చించారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో కలిసి పనిచేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. అలాగే గ్రామాలు, పట్టణాల్లో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు అభిప్రాయపడ్డారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఇక రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా తీసుకోవాల్సిన చర్యలపై కూడా సమాలోచనలు జరిపారు. కార్యకర్తల ఐక్యతతోనే పార్టీ మరింత బలపడుతుందని, అందరూ కలిసి పనిచేస్తే భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గుడిసె శ్రీరాములు, కల్లుబాయి మల్లికార్జున, సాధించుకోవాలి బాబురావు, దేవేంద్ర, రాఘవరెడ్డి, భాస్కర్, భారత్, రమేష్ తదితర స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## రంజాన్ మాసం సందర్భంగా సంతకూడ్లూరులో ఇఫ్తార్ విందు పాల్గొన్న కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షురాలు ఆది కృష్ణమ్మ



ఆదోని , మార్చి 15 (అనంత ప్రభ)

ఆదోని మండలం సంతకూడ్లూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు రామోజీ రాగప్ప నివాసంలో పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం ఆదివారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీపీ పంపాపతి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి రంజాన్ మాసం పవిత్రతను స్మరించుకున్నారు. అనంతరం ముస్లిం పెద్దలు మౌలా, గౌస్, డిష్ మౌలా, దివాన్ వలి, అబ్దుల్ రజాక్, షేక్ నబి, ఆశం తదితరులను మర్యాదపూర్వకంగా కలుసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ రంజాన్ మాసం త్యాగం, సహనం, సేవాభావానికి ప్రతీక అని తెలిపారు. సమాజంలో మతసామరస్యం, సౌహార్దం, ఐక్యత కొనసాగాలని ఆకాంక్షించారు. అన్ని మతాల ప్రజలు పరస్పరం గౌరవించుకుంటూ సోదరభావంతో జీవిస్తే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గుడిసె శ్రీరాములు, బజారప్ప, కల్లుబావి మల్లికార్జున, రాఘవరెడ్డి, విజయ్ చంద్ర భారత్, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో సౌహార్దంగా జరిగింది.

## ఆదోని జిల్లా సాధన కోసం 120వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష




ఆదోని, మార్చి 15 (అనంత ప్రభ)

ఆదోని జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు ఈరోజుతో 120వ రోజుకు చేరుకున్నాయి. ఆదోని జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ దీక్షలకు వివిధ రాజకీయ, సామాజిక సంస్థల నాయకులు మద్దతు తెలియజేస్తున్నారు.

ఈ సందర్భంగా ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు వై.పి. నాగరాజు, పగడాల కోదండ, గుమ్మల బాలస్వామి, సుజ్ఞానమ్మల అధ్యక్షతన కొనసాగుతున్న దీక్షలో పాల్గొన్న వారందరికీ జేఏసీ తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఆదోని జిల్లా సాధన కోసం ప్రజలు పెద్ద ఎత్తున ఐక్యంగా ముందుకు రావడం సంతోషకరమని వారు పేర్కొన్నారు.

ఈ దీక్షకు మద్దతుగా రామాంజనేయులు (అడ్వకేట్), రాజ్ కుమార్, నల్లారెడ్డి, రామాంజనేయులు, సుభాష్ చంద్రబోస్ తదితరులు సంఘీభావం తెలిపారు. అలాగే బహుజన సమాజ్వాది పార్టీ నాయకులు కూడా ఆదోని జిల్లా సాధన కోసం జరుగుతున్న రిలే నిరాహార దీక్షకు మద్దతు ప్రకటించారు.

ఈ సందర్భంగా దేవిశెట్టి ప్రకాష్ (మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్), మదాస్ జగన్ (ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు), దస్తగిరి నాయుడు (బీసీ ఫెడరేషన్ నాయకులు), గోవిందరాజులు తదితరులు దీక్ష శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

నాయకులు మాట్లాడుతూ, ఆదోని ప్రాంత అభివృద్ధికి జిల్లా అత్యంత అవసరమని తెలిపారు. ఆదోని జిల్లా సాధించేంతవరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదోనిని జిల్లాగా ప్రకటిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తామని జేఏసీ నాయకులు పేర్కొన్నారు.


## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎంఈఓ మహమ్మద్ గౌస్




కూడేరు, మార్చి 15 (అనంత ప్రభ)

కూడేరు మండలంలో 16-03-2026 సోమవారం నుండి జరుగు 10 వ తరగతి పరీక్షల కోసం రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. జడ్పీ హైస్కూల్ కూడేరు నందు 200 మంది రెగులర్, 35 మంది సప్లిమెంటరీ విద్యార్థులను మరియు కేజీబీవీ కూడేరు నందు 109 మంది విద్యార్థులను కేటాయించారు. పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లను ఆదివారం రోజున ఎంఈఓ మహమ్మద్ గౌస్ పరిశీలించారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాయడానికి వీలుగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. విద్యార్థుల హాల్ టికెట్ల నందు వారు ఏ కేంద్రానికి కేటాయించారు మరియు వారు రాయవలసిన పరీక్షలు, అవి నిర్వహించే తేదీలు వివరంగా వ్రాయబడి ఉంటాయి. ఇంకా వారు పాటించవలసిన సూచనలు కూడా ఉంటాయి. వాటిని పాటిస్తూ పరీక్షలకు హాజరై విద్యార్థులు పరీక్షలు వ్రాయాల్సి ఉంటుందని అన్నారు

## శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయం నందు 17 న విశేష పూజలు కార్యక్రమాలు



కూడేరు,మార్చి 15 (అనంతప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని ప్రసిద్ధ చెందిన ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి దేవాలయం నందు 17-3-2026 తేదీన మంగళవారం రోజున సాయంకాలం 5: గంటలకు స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించబడును. ఈ పూజా కార్యక్రమాల యందు వివాహాలు కాని వారు అలాగే శని దోషాలు ఉన్నవారు, అలాగే భక్తుల సర్వ దోష నివారణ కొరకు శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయం నందు శ్రీ పార్వతి పరమేశ్వరులకు రుద్రాభిషేకం, కుజదోష, కాలసర్పదోష , సర్పదోష వివిధ దోషాల నివారణ కొరకు మూల మంత్ర బీజాక్షర హోమము" నిర్వహించబడతాయి కావున భక్తులు మంగళవారం సాయంత్రం 4:30 గంటలకు స్వామివారి విశేష పూజా కార్యక్రమాలు అభిషేకం నందు హోమము నందు పాల్గొని సర్వ దోషాలను తొలగించుకోవాలని ఆలయ అర్చకులు తెలియజేశారు

## నేడు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర దేవస్థానం నందు కొబ్బరి చిప్పలు సేకరించి హక్కు వేలము



ఆత్మకూరు, మార్చి 15 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం పంపనూరు గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు 16-03-2026 వ తేదీ సోమవారం ఉదయం 11-00 గంటలకు దేవస్థానము ఆవరణలో కొబ్బరి చిప్పలు సేకరించు కొను హక్కు వేలము నిర్వహించబడును . కావున ఆసక్తి ఉన్నవారు ఈ వేలము లో పాల్గొనవచ్చుని ఆలయ కార్య నిర్వహణ అధికారి బి. బాబు, ఆలయ చైర్మన్ జి. వేణుగోపాల్ రెడ్డి,పాలక మండలి సభ్యులు తెలియజేశారు.

## శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్ఆర్సిపి విభాగం అధ్యక్షుడిగా నాగమల్లేశ్వర్ రెడ్డి



ఆత్మకూరు, మార్చి 15 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం తలుపూరు గ్రామానికి చెందిన ఎస్. నాగమల్లేశ్వర్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ విభాగం శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడిగా నియమించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చొరవతో వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయం నుండి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే రాప్తాడు నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పూల గుచ్ఛాన్ని అందజేసి తెలియజేశారు. తనకు అవకాశం కల్పించడం పట్ల మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశాడు. నా మీద ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా రాప్తాడు నియోజకవర్గం తో పాటు శ్రీ సత్యసాయి జిల్లా లో బూత్ కమిటీల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని నాగమల్లేశ్వర్ రెడ్డి తెలియజేశారు

## ఉగాది పురస్కారం అందుకున్న బీజేపీ రాష్ట్ర నాయకురాలు వనగుంది విజయలక్ష్మి



గుంతకల్లు, మార్చి 15 (అనంత ప్రభ)

మహాయోగ ఒ కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పురస్కార కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకురాలు వనగుంది విజయలక్ష్మి ఉగాది పురస్కారం అందుకున్నారు. పార్టీ అభివృద్ధి కోసం ఆమె అహర్నిశలు కృషి చేయడం, సమాజ సేవలో చురుకుగా పాల్గొనడం వంటి సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని ప్రదానం చేసినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధినేత మహేష్ బాబు చేతుల మీదుగా వనగుంది విజయలక్ష్మిని ఘనంగా సత్కరించి ఉగాది పురస్కారాన్ని అందజేశారు. ప్రస్తుతం ఆమె భారత ప్రభుత్వానికి చెందిన ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్‌గా కూడా సేవలందిస్తున్నారు.

ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ, తన సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేసిన మహాయోగ ఒ కల్చరల్ ట్రస్ట్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సత్కారం తనలో మరింత ఉత్సాహాన్ని నింపి, భవిష్యత్తులో మరింతగా సమాజ సేవలో పాల్గొనడానికి ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు









## వీటిని రాస్తే దోమలు కుట్టవట..



లైట్ కలర్ డ్రెస్సెస్..

మీరు గమనించారా.. డార్క్ కలర్స్ డ్రెస్సెస్ వేసుకుంటే దోమలు ఎక్కువ కుడతాయి. అలా కాకుండా ఉండేందుకు లైట్ కలర్ బట్టలు వేసుకోవాలి.

నిండుగా బట్టలు వేసుకోవడం..

చర్మం కనిపించేలా బట్టలు వేసుకుంటే దోమలు కుడతాయి. అందుకే నిండుగా కవర్ అయ్యేలా బట్టలు వేసుకోండి. దీని వల్ల దోమలు కుట్టకుండా తప్పించుకోవచ్చు.

గాలి వీచే చోట్ల ఉండడం..

గాలికి దోమలు చాలా వరకూ ఉండవు. కాబట్టి, మీరు గాలి ఎక్కువగా ఉండే స్థలంలో ఉ ండండి. దీంతో దోమలు మిమ్మల్ని ఎక్కువగా కుట్టవు. మీ చుట్టు కూడా ఉండవు.

ఇంటి చుట్టు పక్కల ఉండే చెత్తని క్లీన్ చేయాలి. గడ్డిని తీసేయాలి. ఇందులోనే ఎక్కువగా దోమలు ఉంటాయి. వీటిని క్లీన్ చేయడం వల్ల దోమలు కుట్టకుండా తప్పించుకోవచ్చు.

## పెసరపప్పు - సొరకాయతో క్రిస్పీ దోశె, పిల్లలకు బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్



దోశె, ఇడ్లీ, వడ...ఇవే బ్రేక్ ఫాస్ట్‌లు తిని తిని బోరు కొట్టిందా? అయితే ఇలా పెసర, సొరకాయ దోశెలు వేసుకుని తినండి. కొబ్బరి చట్నీతో ఈ దోశెను తింటే రుచి మామూలుగా ఉండదు. ఆరోగ్యానికి పెసర్లు, సొరకాయ... రెండూ మేలే చేస్తుంది. కాబట్టి వీటిని తినడం వల్ల అంతా ఆరోగ్యమే.

కావాల్సిన పదార్థాలు
పెసర పప్పు – ఒక కప్పు
సొరకాయ ముక్కలు – ఒక కప్పు
బియ్యప్పిండి – ఒక స్పూను
అల్లం ముక్క – చిన్నది
పచ్చిమిర్చి – రెండు
కొత్తిమీర – ఒక కట్ట
నూనె – రెండు టేబుల్ స్పూన్లు
ఉప్పు – రుచికి సరిపడా

తయారీ ఇలా
1. పెసర పప్పు ముందు రోజు రాత్రే నానబెట్టుకోవాలి.
2. ఉదయం మిక్సీలో పెసరపప్పు, అల్లం, పచ్చిమిర్చి వేసి మెత్తగా రుబ్బుకోవాలి.
3. ఆ మిశ్రమం మరీ జారుగా కాకుండా గట్టిగా రుబ్బుకోవాలి.
4. సొరకాయ ముక్కలను కూడా మిక్సీలో వేసి మెత్తగా రుబ్బుకోవాలి.
5. ఆ సొరకాయ పిండిని పెసరపప్పు మిశ్రమంలో కలుపుకోవాలి.
6. అందులో కొత్తిమీర తరుగు, బియ్యప్పిండి, ఉప్పు కలుపుకోవాలి.
7. పిండి మరీ గట్టిగా ఉండే కాస్త నీళ్లు కలుపుకోవచ్చు.
8. స్టవ్ పై పెనం పెట్టి నూనె వేసుకోవాలి. పిండిని దోశెలా వేసుకోవాలి.
9. రెండు వైపులా కాల్చుకుని కొబ్బరి చట్నీతో తింటే ఆ టేస్టే వేరు.

పెసరపప్పు తినడం వల్ల బరువు పెరగరు. కాబట్టి పెసరట్టును తరచూ చేసుకుని తింటే మంచిది. పెసరట్టు తినడం వల్ల త్వరగా పొట్ట నిండిన ఫీలింగ్ వస్తుంది. తద్వారా ఎక్కువ తినకుండా కంట్రోల్ చేసుకోవచ్చు. పెసరపప్పులో పొటాషియం, ఐరన్ అధికంగా ఉంటాయి. అందువల్ల రక్తహీనత సమస్య రాకుండా ఉంటుంది. అంతే కాదు పెసర్లు అధిక రక్తపోటు బారిన పడకుండా కాపాడతాయి. కండరాల తిమ్మిరి, నొప్పులను తగ్గించడంలో ఇవి ముందుంటాయి. వీటిలో మెగ్నీషియం, రాగి, ఫోలేట్, ఫైబర్, విటమిన్ బి6 వంటి ఆవశ్యక పోషకాలు ఉంటాయి.

సొరకాయ తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కాల్షియం, విటమిన్ సి, ఫాస్పరస్, బి కాంప్లెక్స్ అధికంగా ఉంటుంది. సొరకాయ తినడం వల్ల శరీరానికి చలువ చేస్తుంది. కాబట్టి సొరకాయ దోశె వేసవిలో తినడం వల్ల శరీరానికి చల్లదనం వస్తుంది. సొరకాయల్లో పీచు పదార్థం అధికంగా ఉంటుంది. దీన్ని తినడం వల్ల మలబద్ధకం సమస్య తగ్గుతుంది. ఆయుర్వేదం చెప్పిన ప్రకారం సొరకాయ, పెరుగు కలిపి తింటే ఎంతో ఆరోగ్యం. సొరకాయ తినడం వల్ల శరీరానికి అందే కేలరీలు చాలా తక్కువ. కాబట్టి బరువు పెరుగుతామన్న భయం అవసరం లేదు. మూత్రాశయ ఇన్ఫెక్షన్ సమస్య ఉన్న వారికి సొరకాయ చాలా మేలు చేస్తుంది. ఇది తినడం వల్ల దాహాన్ని తగ్గిస్తుంది.

## పెసరపప్పు - సొరకాయతో క్రిస్పీ దోశె, పిల్లలకు బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్



క్యాబేజీతో చేసే వంటలు చాలా తక్కువ. కూర, వేపుడు, మంచురియా మాత్రమే చేస్తారనుకుంటాం కానీ వాటితో వడలు కూడా చేసుకోవచ్చు. పిల్లలకు, పెద్దలకు నచ్చే స్నాక్ రెసిపీ. ఒకసారి చేసుకుంటే మళ్లీ తినాలనిపిస్తుంది.వీటిని చేయడం పెద్ద కష్టమేం కాదు.

కావాల్సిన పదార్థాలు ,క్యాబేజీ తరుగు – ముప్పావు కప్పు
మినపప్పు – అర కప్పు, కొత్తిమీర తరుగు – పావు కప్పు
పచ్చిమిర్చి – ఒకటి, ఉప్పు –రుచికి సరిపడా
నీళ్లు – తగినన్ని, నూనె – డీప్ ఫ్రై చేయడానికి సరిపడా
పచ్చి బఠానీ – పావు కప్పు, ఉల్లిపాయ – ఒకటి

తయారీ ఇలా
1. మినపప్పు నాలుగ్గంటలు నానబెట్టి రుబ్బుకోవాలి. నీరు ఎక్కువగా వేయకుండా చిక్కగా రుబ్బుకోవాలి.
2. క్యాబేజీ సన్నగా తరుక్కోవాలి. పచ్చి బఠానీలు ఉడకబెట్టాలి.
3. పచ్చిబఠానీలను మెత్తగా చేత్తో నలిపేయాలి.
4. మినపప్పు రుబ్బును గిన్నెలో వేసి అందులో పచ్చిబఠానీల పేస్టు, క్యాబేజీ తరుగు, ఉల్లిపాయల తరుగు, పచ్చిమిర్చి తరుగు వేసి కలపాలి.
5. అందులో ఉప్పు, కొత్తిమీర వేసి బాగా కలపాలి.
6. కళాయిలో నూనె వేసి వేడెక్కనివ్వాలి.
7. రుబ్బును వడల్లా నూనెలో వేయించుకుంటే క్యాబేజీ వడలు రెడీ అయిపోతాయి.
8. నూనెను పీల్చే కాగితంపై వాటిని వేస్తే వడల్లో ఉన్న నూనెను పీల్చేస్తాయి.

క్యాబేజీ ఉపయోగాలు...
క్యాబేజీ వాసన చాలా మందికి నచ్చదు. కానీ అది పోషకాల పుట్ట. ఇందులో కాల్షియం, అయోడిన్, పొటాషియం, సల్ఫర్, ఫాస్పరస్, ఐరన్ వంటి పోషకాలు ఉంటాయి. విటమిన్ల విషయానికి వస్తే ఎ, బి, సి , ఇ, కెతో పాటూ ఫోలిక్ యాసిడ్లు లభిస్తాయి. ఈ కూర తినడం వల్ల బరువు పెరగరు. క్యాలరీలు చాలా తక్కువగా లభిస్తాయి. దీనిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ శక్తి అధికం. క్యాబేజీని తరచూ తినడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుంది. మహిళలు దీన్ని తినడం రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుంది. అయితే అధికంగా తింటే మాత్రం సమస్యలు వస్తాయి. ఆడవారిలో థైరాయిడ్ వచ్చే ప్రమాదం ఉంది. అందుకే వారానికి రెండు మూడు సార్లు కన్నా ఎక్కువ తినకూడదు. గుండెజబ్బులు, స్ట్రోక్ వచ్చే అవకాశాన్ని, చర్మ సంబంధిత సమస్యల్ని, అల్సర్లను తగ్గించే లక్షణం ఉంది. దీనిలో విటమిన్ సి పుష్కలంగా ఉ ంటుంది. దీనితో చేసిన వంటలు తినడం వల్ల రోగనిరోధక వ్యవస్థ మెరుగుపడుతుంది. చైనీయులు క్యాబేజీ రసాన్ని ఔషధాల్లో వాడతారు. పచ్చి క్యాబేజీ రసాన్ని తాగినా ఎంతో మేలు జరుగుతుంది. క్యాబేజీని పచ్చిగా కూడా తినగం, ఫాస్ట్ ఫుడ్‌లలో పచ్చిగానే చల్లుతారు. రైస్‌కు ఇవి ఎంతో రుచిని ఇస్తాయి. ఇక టమోటా వేసి వండే క్యాబేజీ కూర,క్యాబేజీ వేపుడు చాలా రుచిగా ఉంటాయి. పిల్లలకు దీన్ని కనీసం వారానికి రెండు సార్లు పెట్టడం వల్ల చాలా మేలు జరుగుతుంది.

## మటన్ మెత్తగా, త్వరగా ఉడకాలంటే.. ఈ టిప్స్ ఫాలో అవ్వండి..!



అల్లం..

మటన్ ఉడికించేప్పుడు దానిలో అల్లం తురిమి/ అల్లం పేస్ట్ వేయండి. ఇలా చేస్తే.. మటన్ తర్వగా ఉడుకుతుంది. అల్లంలోని ప్రొటియోల్యెటి ఎంజైమ్స్ కారణంగా.. మటన్ మెత్తగా, త్వరగా ఉండుకుతుంది. మటన్ కూరలో సాధారణంగా అల్లంవెల్లుల్లి పేస్ట్ వేస్తూ ఉంటాం. కానీ ముందు అల్లం తురము వేసి మాంసం ఉడికిన తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేయండి.

బొప్పాయి..

మటన్ ఉడికేప్పుడు.. బొప్పాయి ముక్కలు వేసినా త్వరగా, మెత్తగా ఉండుకుతుంది. కుక్కర్‌లో మటన్ ఉడికించేప్పుడు.. పచ్చి బొప్పాయి ముక్క వేసి మూత పెట్టండి. ఇలా చేస్తే మాంసం మెత్తగా ఉడకడమే కాదు, మృదువుగానూ ఉంటుంది. బొప్పాయిలోని పెపైన్ అనే ఎంజైమ్ మాంసంలోని బంధాలు విడిగొడుతుంది. బొప్పాయిలోని ఎంజైమ్స్ మటన్ తొందరగా ఉ డకడానికి సహాయపడతాయి. బొప్పాయి ఎక్కువగా వేయవద్దు.. ఇలా చేస్తే కర్రీ టేస్ట్ మారిపోతుంది.
పెరగుతో మారినేట్ చేయండి..

మటన్ వండటానికి ఒక గంట ముందు.. మాంసాన్ని పెరుగులో మారినేట్ చేయండి. ఇలా మాంసాన్ని పెరుగులో గంటసేపు నానబెటితే త్వరగా ఉడుకుతుంది

## ఇంట్లోనే ఈజీగా పీల్ ఆఫ్ మాస్క్ తయారు చేసుకోండిలా..!

చాలామంది అమ్మాయిలు.. వాళ్ల బ్యూటీ కేర్‌లో పీల్ – ఆఫ్ మాస్క్‌లు వాడుతూ ఉంటారు. పీల్ – ఆఫ్ మాస్క్‌లు చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. ఇవి డెడ్ సెల్స్‌ను తొలగించి, చర్మ రంధ్రాలను అన్‌లాగ్ చేయడంలో సహా–యపడతాయి. చర్మం నుంచి మురికి, నూనె, ఇతర మలినాలను తొలగించి రిఫ్రెష్‌గా మారుస్తుంది. మొటిమలు, మొటిమల మచ్చలను తొలగిస్తాయి. పీల్–ఆఫ్ మాస్క్‌లను తరచుగా వాడితే.. చర్మం మృదువుగా, కోమలంగా మార–ుతుంది. ముడతలు, గీతలు కూడా మాయం అవుతాయి. అయితే, చాలామంది మార్కెట్లో తొరికే పీల్ – ఆఫ్ మాస్క్‌లను ఎక్కువగా వాడుతూ ఉంటారు. మన ఇంట్లో దొరికే సహజ పదార్థాలతో.. పీల్ – ఆఫ్ మాస్కాలను సులభంగా తయారు చేసుకోవచ్చు.

చార్కోల్ పీల్ – ఆప్ మాస్క్..

మీ సౌంద్య సంరక్షణలో చార్కోల్ అద్భుతం చేస్తుందనే చెప్పాలి. ఇది చర్మం నుంచి టాక్సిన్స్‌ను బయటకు పంపుతుంది. చర్మ రంధ్రాలను లోతుగా శుభ్రపరుస్తుంది. పోర్స్ బిగించి, చర్మం యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. చర్మాన్ని కాంతివంతంగా మారుసుతుంది. చార్కోల్ పీల్ – ఆప్ మాస్క్‌ను తయారు చేయడానికి.. ఒక టేబుల్ స్పూన్ యాక్టివేటెడ్ చార్కోల్ పౌడర్, ఒక టేబుల్ స్పూన్ బెంటోనైట్ క్లే, ఒక టేబుల్ స్పూన్ అన్ ఫ్లేవర్డ్ జెలటిన్‌ను ఒక గిన్నెలో తీసుకుని మిక్స్ చేయండి. దీనిలో ఒక టేబుల్ స్పూన్ నీళ్ళు వేసి పేస్ట్‌లా చేయాలి. దీన్ని మీ ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయండి. ఇది 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత దీన్ని మెల్లగా తొలగించండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. మీ ముఖం ప్రకాశవంతంగా మారుతుంది.

ఎగ్ వైట్ పీల్ – ఆఫ్ మాస్క్..

ఎగ్ వైట్‌లో ప్రోటీన్ మెండుగా ఉంటుంది. ఇది చర్మాన్ని బిగుతుగా ఉంచుతుంది, మొటిమలు, మొటిమల మచ్చలను దూరం చేస్తుంది. మొటిమల సమస్యతో బాధపడే వారికి ఈ పీల్ – ఆఫ్ మాస్క్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. దీన్ని త–యారు చేయడానికి.. గుడ్డు తెల్లసొనను.. నురుగులా అయ్యేవరకు బీట్ చేయండి. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి.. 10–15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత దాన్ని పీల్ చేయండి.

కాఫీ పీల్ – ఆఫ్ మాస్క్..

కాఫీలో యాంటీఆక్సిడెంట్ గుణాలు మెండుగా ఉంటాయి. ఇది వృద్ధాప్యా ఛాయలను నిరోధిస్తుంది, వాపును తగ్గిస్తుంది, చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. కాఫీ పీల్–ఆఫ్ మాస్క్‌ను తయారు చేయడానికి, ఒక టేబుల్ స్పూన్ కాఫీ పొడిలో, ఒక టేబుల్ స్పూన్ తేనెను, అన్ ఫ్లేవర్డ్ జెలటిన్ మిక్స్ చేయండి. దానిలో ఒక టేబుల్ స్పూన్ నీళ్ళు వేసి మెత్తగా పేస్ట్ అయ్యేవరకు కలపాలి. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి.. 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఈ తర్వాత పీల్ ఆఫ్ చేయండి. ఈ మాస్క్ మీ చర్మాన్ని మృదువుగా, రిఫ్లేష్‌గా ఉంచడమే కాకుండా.. ముతలు, గీతలను తగ్గిస్తుంది.

కీరా పీల్ – ఆఫ్ మాస్క్..

వేసవి అధిక ఉష్ణోగ్రతల నుంచి చర్మాన్ని రక్షించడానికి.. కీరా పీల్ ఆఫ్ మాస్క్ బెస్ట్ అని చెప్పొచ్చు. కీరా శీతలీకరణ గుణాలు మెండుగా ఉంటాయి, ఇది వడదెబ్బ తగిలిన చర్మాన్ని శాంతపరుస్తుంది, మంట, ఎరుపును దూరం చేస్తుంది. కీరా పీల్ – ఆఫ్ మాస్క్ తయారు చేయడానికి. కీరా పేస్ట్‌లో ఒక టేబులు స్పూన్ అన్ ఫ్లేవర్డ్ జెలటిన్ వేస్ మెత్తని పేస్ట్‌లా చేయండి. ఈ పేస్ట్‌ను ముఖానికి అప్లై చేసి.. 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత పీల్



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే ఆషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్లేకు పేరుంది. 2009లో యార్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యురిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com